ఇఫ్తార్ విందులో ప్రసంగిస్తున్న ఎంపీ అన్వర్ రాజా

పాల్గొన్న ముస్లిం మహిళలు

మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

కాంచీపురం, న్యూస్‌టుడే: రాజుల కాలం నుంచి రంజాన్ సందర్భంగా నిర్వహించే ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని అన్నాడీఎంకే మైనారిటీ విభాగం కార్యదర్శి ఎంపీ అన్వర్ రాజా పేర్కొన్నారు. కాంచీపురం జిల్లా అన్నాడీఎంకే మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా స్థానిక బస్టాండు సమీపంలోని ఒక కల్యాణ మండపంలో గురువారం రాత్రి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కాంచీపురం పడమర జిల్లా మైనారిటీ విభాగం కార్యదర్శి కె.పి.ఏసుపాదం నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాంచీపురం ఎంపీ మరకదం కుమరవేలు, రాష్ట్ర మైనారిటీ విభాగం కార్యదర్శి ఎంపీ ఎ.అన్వర్ రాజాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇఫ్తార్ విందు ప్రాధాన్యత గురించి వివరించిన అన్వర్ రాజా రాజుల కాలం నుంచి నిర్వహిస్తున్న ఇఫ్తార్ విందు మత సామరస్యతకు ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. అందుకే దివంగత ముఖ్యమంత్రి జయలలిత ఇఫ్తార్ విందు ప్రాముఖ్యత గురించి తెలుసుకొని అన్నాడీఎంకే మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, తాను ఈ కార్యక్రమాల్లో పాల్గొని పేద ముస్లింలకు సహాయాలు అందజేశానని గురు చేశారు. రంజాన్ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా మసీదులకు బియ్యం కేటాయించి 'అమ్మ' అడుగుజాడల్లో ప్రస్తుత ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి నడుస్తున్నారని, మైనారిటీల సంక్షేమాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. ఈ ఇఫ్తార్ విందులో ముస్లింలతో పాటు పలువురు హిందువులు, క్రైస్తవులు పాల్గొన్నారు. కార్యక్రమంలో అన్నాడీఎంకే కాంచీపురం జిల్లా పడమర జిల్లా కార్యదర్శి పి.గణేశన్, మాజీ ఎమ్మెల్యేలు వి.సోమసుందరం, మైథిలీ తిరునావుక్కరసు, జిల్లా పంచాయతీ మాజీ అధ్యక్షుడు కాంచీ పన్నీరు సెల్వం, ఎంజీఆర్ మంద్రం కార్యదర్శి ఎ.తమిమ్ హుసేన్, అన్నాడీఎంకే పట్టణ కార్యదర్శి ఎస్సీ స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎంపీ అన్వర్ రాజా పేద ముస్లిం మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

పేద మహిళలకు రంజాన్ సందర్భంగా చీరెలను పంపిణీ చేస్తున్న ఎంపీ అన్వర్ రాజా.

శ్రీరామచంద్ర విశ్వవిద్యాలయానికి

నూతన ఉపకులపతి

చెన్నై, న్యూస్‌టుడే: ప్రముఖ ఎముకల శస్త్రచికిత్స నిపుణుడు డాక్టర్ పీవీ విజయరాఘవన్ శ్రీ రామచంద్ర విశ్వవిద్యాలయానికి నూతన ఉప కులపతిగా నియమితులయ్యారు. అయన్ను ఈ పదవికి నియమిస్తూ కులపతి వీఆర్ వెంకటాచలం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతకుముందు ఈ పదవిలో ప్రముఖ కార్డియోలాజిస్టు డాక్టర్ జేఎస్ఎన్ మూర్తి సేవలందించారు. ఆర్వీ సెంగుట్టువన్ ప్రొఫెసర్‌గా, డాక్టర్ మహేష్ వాకమూడి నూతన డీన్‌గా నియమితులయ్యారు. ప్రస్తుతం న్యాయ విభాగంలో అదనపు రిజిస్ట్రార్‌గా ఉన్న వి.స్వామినాథన్ రిజిస్ట్రార్‌గా పదోన్నతి పొందారు. విద్యా విభాగం డీన్‌గా డాక్టర్ ఎ.రవికుమార్‌ను నియమించినట్లు విశ్వవిద్యాలయ వర్గాలు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నాయి.

డాక్టర్ పీవీ విజయ రాఘవన్

ఆర్వీ సెంగుట్టువన్

ఘనంగా 'ఐటీఎం' స్నాతకోత్సవం

చెన్నై, న్యూస్‌టుడే: 'ఇన్‌స్టిట్యూట్ ఫర్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్' (ఐటీఎం) 23వ స్నాతకోత్సవం నగరంలోని ఓ ప్రైవేటు హోటల్లో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ సి.శైలేంద్రబాబు (ఐపీఎస్) ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. టీనగర్ కేసరి మహోన్నత పాఠశాలలో 10, ప్లస్‌టూ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేశారు. ప్లస్‌టూలో పి.నాగమణి, పదో తరగతిలో ఎ.శారద అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులయ్యారని, వీరికి రూ.5 వేల చొప్పున నగదు బహుమతిగా అందజేశామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా శైలేంద్రబాబు మాట్లాడుతూ కొందరు తమ పిల్లలను చాలా వ్యయ ప్రయాసలతో చదివిస్తున్నారన్నారు. ప్రొఫెసర్ సుందరీ సురేష్ ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రోత్సహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కేసరి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగుల గోపాలయ్య, ఐటీఎం సంస్థల ఛైర్మన్ డాక్టర్ వీవీ రమణ, రెప్పో బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరక్టరు ఆరెస్ ఇసిల్లా, ప్రొఫెసర్ ఆర్ఎస్ఎన్ మణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి నగదు బహుమతి అందజేస్తున్న శైలేంద్రబాబు

గంగా ఆసుపత్రిలో ఎయిర్ అంబులెన్స్ సేవలు

ఎయిర్ అంబులెన్స్ వద్ద వైద్యులు తదితరులు

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: కోయంబత్తూరు పట్టణపరిధిలోని గంగా ఆసుపత్రి ప్రాంగణంలో ఎముకలు, ప్లాస్టిక్ సర్జరికి సంబంధించి ఎయిర్ అంబులెన్స్ సర్వీసును శుక్రవారం ప్రారంభించారు. అత్యవసర పరిస్థితుల్లో ఇందులో సేవలందించే వీలుంటుందని వీలేకరుల సమావేశంలో వైద్యులు తెలిపారు. ఆసుపత్రుల సంచాలకులు డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ ఈ సేవలను క్రమేపీ నగరం మొత్తం విస్తరిస్తామన్నారు. ఈ అంబులెన్స్‌లో రోగి, వారి సహాయకులు, ఇద్దరు సిబ్బందితో కలిసి మొత్తం నలుగురు ప్రయాణించవచ్చన్నారు. రహదారి ప్రమాదాల్లో చిక్కుకున్న వారు, గుండె సంబంధ వ్యాధిగ్రస్తులను, అవయవాలను తరలించడం వంటివి ఈ అంబులెన్స్ ద్వారా జరుగుతాయన్నారు. ఒకసారి ఇందనం నింపితే 450 కిలోమీటర్లు ప్రయాణించవచ్చని రాజశేఖర్ పేర్కొన్నారు. ఈ అంబులెన్స్ కొండ ప్రాంతాలైన ఊటీ తడిసర స్థలాలకు వెళ్లగలదని, ముంబుండు కేరళ, కర్ణాటక రాష్ట్రాల వరకు వీటి సేవలను విస్తరించే యోచనలో ఉన్నామన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి వ్యవస్థాపకులు డాక్టర్ జేజీ పణ్ణుగనాథన్, డాక్టర్ రాజసుభాషిత తదితరులు పాల్గొన్నారు.

సావనీరు విడుదల చేస్తున్న ఐసరీ గణేశన్, లారెన్స్ తదితరులు

మధుమేహానికి ఆధునిక వైద్యంపై నేటి నుంచి సదస్సు

చెన్నై (సాంస్కృతికం), న్యూస్‌టుడే: ఆపోలో ఆసుపత్రులతోపాటు ఆపోలో చక్కెర చికిత్సాలయాల (సుగర్ క్లినిక్స్) సంయుక్త ఆధ్వర్యంలో శని, ఆదివారాల్లో అంతర్జాతీయ మధుమేహ ఆధునిక వైద్యం- 2017 పేరిట సదస్సు నిర్వహించనున్నట్లు ఆపోలో గ్రూపు సంస్థల ఉపాధ్యక్షురాలు డాక్టర్ ప్రీతారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వీలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ సదస్సు వివరాలను వివరించారు. మధుమేహ నివారణలో వ్యక్తిగత శ్రద్ధ శకం (దయాబెటీస్ మేనేజ్‌మెంట్ ఇన్ ది ఈరా ఆఫ్ పర్సనలైజ్డ్ కేర్) అనే అంశంపై ఐటీసీ గ్రాండ్ చోళలో నిర్వహించనున్న సదస్సు శనివారం సాయంత్రం మూడు గంటలకు మొదలవుతుందన్నారు. సాయంత్రం 6.30 గంటలకు ఆపోలో ఆసుపత్రుల వ్యవస్థాపక ఛైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి.రెడ్డి సదస్సును ప్రారంభిస్తారన్నారు. దేశ విదేశాలలో ప్రఖ్యాత్మక సంస్థల నుంచి వైద్య నిపుణులు పలు అంశాలపై ప్రసంగించనున్నారన్నారు. క్రమంగా మనదేశం మధుమేహ రాజధానిగా పరిణమించే ప్రమాదముందని హెచ్చరించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ రానున్న రోజుల్లో మధుమేహాన్ని అదుపు చేయడంలో, చికిత్సకు అయ్యే ఖర్చులను తగ్గించడానికి నిపుణుల సలహాలు అవసరమన్నారు. మధుమేహాన్ని త్వరగా గుర్తించి, త్వరగా చికిత్సను అందించాలన్నారు. లేకుంటే గుండె, మూత్రపిండాల జబ్బులు కూడా సంభవిస్తాయన్నారు. ప్రస్తుతం ప్రతి పది మందిలో ఒకరు మధుమేహంతో బాధపడుతున్నారన్నారు. తమ అధీనంలో ప్రస్తుతం మొత్తం 55 సుగర్ క్లినిక్‌లు ప్రపంచస్థాయి సేవలు అందిస్తున్నాయన్నారు. రెండున్నర సంవత్సరాల్లో దాదాపు ఆరు లక్షల మందికి పరీక్షలు నిర్వహించామని, అందులో రెండున్నర లక్షల మందికి మధుమేహానికి చికిత్సలు అందించామన్నారు. దేశ విదేశాల నుంచి దాదాపు వేయి మంది ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొంటారన్నారు. ఈ సదస్సు ద్వారా మధుమేహ నివారణలో మెనుమార్పులు లేకుండానే తమ లక్ష్యమన్నారు. ఆపోలో సుగర్ క్లినిక్‌ల సీఈఓ గగన్‌భల్లాతోపాటు డాక్టర్ వెంకటరామన్, డాక్టర్ శాంతారాం తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

వీలేకర్ల సమావేశంలో డాక్టర్ ప్రీతారెడ్డి, వెంకటరమణ, గగన్‌భల్లా, శాంతారాం తదితరులు

షోలింగనల్లూరులో

జేపీఆర్ సంగ్రహాలయం ప్రారంభం

మహాబలిపురం, న్యూస్‌టుడే: కాంచీపురం జిల్లా షోలింగనల్లూరులోని జేపీఆర్ ఇంజినీరింగ కళాశాలలో జేపీఆర్ సంగ్రహాలయం ప్రారంభోత్సవం శుక్రవారం జరిగింది. జేపీఆర్ కళాశాల కులపతి రెజీనా జేపీఆర్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న వేల్స్ విశ్వవిద్యాలయం కులపతి ఐసరీ గణేష్ జేపీఆర్ సంగ్రహాలయాన్ని ప్రారంభించి సావనీరు విడుదల చేశారు. 1970 సంవత్సరంలో 15కు పైగా కళాశాలలను స్థాపించి విద్యాభివృద్ధికి కృషిచేసిన జేపీఆర్‌కు కృతజ్ఞతగా ఆయన జీవితాన్ని వివరించేలా మైసూరులో తయారు చేసిన బొమ్మలను సంగ్రహాలయంలో ఉంచారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంకే ఇంజినీరింగ కళాశాల కులపతి మునిరత్నం, సత్యభామ విశ్వవిద్యాలయం కులపతి మరియసినా జాన్సన్, నటుడు నాసర్‌తో పాటు విద్యా సంస్థలకు చెందిన పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈనాడు

బిసప్రత్రిక కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు

చెన్నై ఆఫీసు

97910 - 83205 /
97910 - 74993/
Fax: 044-2827 5542
eenadu.circhn@gmail.com

బిసప్రతికలలో ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబరు

044-28232390

ప్రియమైన పాఠకులారా ! తమిళనాడు మిన్సుమీ లభప్రాయాలు, సలహాలు, సూచనలు అందజేయగలరు. మీ ప్రాంత సమస్యలనూ తెలియజేయగలరు. మా మెయిల్ ఐడీ:
eenadupress@gmail.com
Contact: 044 - 2826 4189
Office: C-10, Parsn Manere,
602 Anna Salai, Chennai 600 006